ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# నేడు ఉగాది

## తెలుగు నూతన సంవత్సరం



**రామారెడ్డి మార్చ్ 18 (ప్రజాజ్యోతి)**


ఉగాది పండుగ మన తెలుగు వారికి అత్యంత ముఖ్యమైన పండుగ.
"షడ్రుచుల సమ్మేళనం అనగా మీ జీవితం కష్టసుఖాల కలయిక మీ పయనం ఈ ఉగాది మీ ఇంట్లో సరికొత్త వెలుగులు నింపాలని శ్రీ క్రోధినామ సంవత్సర ఉగా"కొత్త చిగురుల ఆశలతో, కోయిలమ్మ పాటల రాగాలతో, ఈ నూతన సంవత్సరం సకల శుభాలను చేకూర్చాలి. అని ఉగాది పండుగ ను"తీపి, వగరు, చేదుల కలయికే జీవితం ఆ జీవితాన్ని చిరునవ్వుతో ఆస్వాదించాలని పెద్దలు ఆశీర్వాదం ఇస్తారు.
చైత్ర మాసం శుక్ల పక్షం పాద్యమి రోజున జరుపుకునే ఈ పండుగ మనకు నవ వసంతానికి మరియు తెలుగు నూతన సంవత్సరానికి ఆరంభం. ఈ పండుగలోఉగాది పచ్చడి ఈ పండుగలో అత్యంత కీలకమైనది షడ్రుచుల పచ్చడి. తీపి, వగరు, చేదు, ఉప్పు, పులుపు మరియు కారం కలగలిసిన


- మిగతా 2లో..


## కామారెడ్డిలో అంతర్జాతీయ స్థాయి

# క్రీడా వసతుల అభివృద్ధి

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 18. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణంలోని ఆర్ ఠ బి గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ స్పోర్ట్స్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కామారెడ్డిని క్రీడల హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియంను అంతర్జాతీయప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రూ. 8 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు.
అదేవిధంగా, స్టేడియాన్ని ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేయడానికి అదనంగా ఒక ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు.
ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి స్థలం కోరగా, వెంటనే ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్‌కు


- మిగతా 2లో..


# అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టు రట్టు

## వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య



# రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక

## - సోదర భావంతో ఐక్యమత్యంగా ఉండాలి - ఎస్పీ రాజేష్ చంద్ర పిలుపు



# అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టు రట్టు

నిజామాబాద్ రూరల్: మార్చి, 18 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో అంతర్రాష్ట్ర స్థాయిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి గుట్టు రట్టు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., మంగళవారం నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు.

పోలీసుల వివరాల ప్రకారం... రాష్ట్రంలోని నాందేడ్ జిల్లా, ధర్మాబాద్, బాసర ప్రాంతాలకు చెందిన షేక్ అర్బజ్ ఏ మయా, షేక్ ఆరిబ్, షేక్ రెహమాన్ తదితరులు కలిసి ముఠాగా ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా నిజామాబాద్, నిర్మల్ జిల్లాల పరిధిలోని బాసర, భైంసా, తానూర్, నవీపేట్, మాక్లూర్, రెంజల్, వర్ని తదితర ప్రాంతాల్లో పల్సర్ బైక్‌లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు.

దొంగిలించిన వాహనాలను బాసర, ధర్మాబాద్ ప్రాంతాలకు చెందిన రిసీవర్లకు తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ ముఠాపై ఇప్పటికే పలు కేసులు నమోదు కాగా, ప్రధాన నిందితులపై గతంలో కూడా బైక్ దొంగతనాలు, చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ నెల 17న నవీపేట్ అయ్యప్ప ఆలయం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన నిందితులను ఆపగా, వారు పారిపోవడానికి యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి.

నిందితుల వద్ద నుంచి మొత్తం 17 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరు నిందితులు



పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రెండు జిల్లాలకు చెందిన 15 కేసులను పోలీసులు చేధించారు. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

ఈ కేసు విచారణలో నిజామాబాద్ డివిజన్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, సీసీఎస్ ఇన్‌చార్జ్ ఏసీపీ మస్తాన్ అలీ పర్యవేక్షణలో నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ డి. సాయినాథ్, నవీపేట్ ఎస్.ఐ కె. శ్రీకాంత్ తదితర పోలీసు సిబ్బంది ప్రతిభ కనబరిచారు. వారి సేవలను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# నేడు ఉగాది



ఈ పచ్చడి మన జీవితంలోని కష్టసుఖాల కలయికను సూచిస్తుంది. తదుపరిపంచాంగ శ్రవణం కొత్త ఏడాదిలో గ్రహగతులు ఎలా ఉన్నాయి, రాశిఫలాలు ఎలా ఉండబోతున్నాయి అని తెలుసుకోవడం ఒక సాంప్రదాయం.కవి సమ్మేళనాలు ఉగాది నాడు కవిత్వం, సాహిత్య చర్చలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున జరుగుతాయి.ప్రకృతి మార్పు చెట్లు చిగురించి, కోయిలమ్మ పాటలతో ప్రకృతి సరికొత్తగా కనిపిస్తుంది.

ఉగాది పచ్చడి ప్రాముఖ్యత...!

ఈ పండుగ రోజున మనం తీసుకునే పచ్చడిలో ఆరు రుచులు మన జీవిత పాఠాలను నేర్పుతాయి

బెల్లం (తీపి) ఆనందంవేప పువ్వు (చేదు) కష్టాలుచింతపండు (పులుపు) నేర్పు,?పచ్చి మామిడి (వగరు) కొత్త సవాళ్లుఉప్పు (ఉప్పు) ఉత్సాహం,మిరపకాయ (కారం) కోపం,ఆవేశం ఇలాంటివి కలగలిపిన పాయసంను హిందూ సాంప్రదాయం ప్రకారం సేవిస్తారు.

## కామారెడ్డిలో అంతర్జాతీయ స్థాయి

# క్రీడా వసతుల అభివృద్ధి

అందజేసినట్లు వెల్లడించారు.ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి పనులను మరియు ప్రతిపాదిత ఇండోర్ స్టేడియం స్థలాన్ని అధికారులు కలిసి పరిశీలించినట్లు పేర్కొన్నారు.స్టేడియం అభివృద్ధికి టెక్ మహీంద్రా సంస్థ సుమారు రూ. 70 లక్షల వరకు సహకారం అందించినట్లు తెలిపారు.

స్టేడియంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశారు

అంతర్జాతీయ ప్రమాణాలతో రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు

ఆధునాతన డ్రైనేజీ వ్యవస్థ

గ్యాలరీలు మరియు ప్రేక్షకుల సౌకర్యాలు

ప్రతిపాదిత స్థలంలో అత్యాధునిక ఇండోర్ స్టేడియం నిర్మాణం

అదనంగా క్రీడాకారులకు అవసరమైన జిమ్, 8 లైన్ల వాకింగ్ ట్రాక్, రైఫిల్ షూటింగ్ సౌకర్యం, టెన్నిస్ కోర్టులు, వాలీబాల్ కోర్టులు, టేబుల్ టెన్నిస్ వంటి ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

స్టేడియానికి సంబంధించిన భూమి రికార్డులను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి ఆక్రమణలు లేకుండా హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వాలు క్రీడలను నిర్లక్ష్యం చేశాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.



గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కామారెడ్డి యువతకు మెరుగైన శిక్షణ అందించేందుకు ఈ స్టేడియం కీలక వేదికగా మారుతుందని అన్నారు.నిధుల మంజూరు ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

పట్టణ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ స్టేడియం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉమాశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పాత రాజు, సుతారి రమేష్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఐరేనీ సందీప్ ,గుడుగుల శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక

కామారెడ్డి ప్రతినిధి మార్చి 18. (ప్రజాజ్యోతి)

ఎఎస్పి కామారెడ్డి మరియు పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు మరియు పోలీసులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ముస్లిం సోదరులు మరియు పోలీస్ సిబ్బందికి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఐక్యమత్యంగా ఉండి, శాంతి సామరస్యాలతో జీవించాలని సూచించారు.

పోలీసు వ్యవస్థలో మత సామరస్యాన్ని పెంపొందించే దిశగా పండుగలను నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు.

కామారెడ్డి జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి ముందుగానే రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, పట్టణ ఎస్హెచ్ఓ నరహరి, ఎస్ఐలు, ముస్లిం సోదరులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డి ముస్లిం సోదరుల కోసం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందు సోదరభావాన్ని ప్రతిబింబించింది.




## జిల్లా ప్రజలకు యుగాది (ఉగాది) శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి మార్చి 18. (ప్రజాజ్యోతి)

ఉగాది తెలుగు నూతన సంవత్సరానికి ఆరంభ సూచికగా నిలిచే పర్వదినమని, ఇది మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విశిష్టమైన వేడుక అని ఆయన తెలిపారు. ఈ శుభ సందర్భంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో, ఆరోగ్యంతో నిండిపోవాలని ఆకాంక్షించారు.



ప్రజలందరూ పరస్పర స్నేహభావంతో, ఐకమత్యంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ యుగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, అవకాశాలు, విజయాలను తీసుకురావాలని జిల్లా పాలనాధికారి ఆకాంక్షించారు.

# జాతీయ పశు వ్యాధి నియంత్రణ

**-134 పశువులకు టీకాలు**
**-టీకాలు వేయడం వల్ల పాల ఉత్పత్తి మెరుగు**
**డాక్టర్ రాంప్రసాద్ సూచన**

**సదాశివనగర్, మార్చి 18(ప్రజాజ్యోతి)**
జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పశువులకు వ్యాధి నిర్మూలన వ్యాక్సిన్ వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. పేర్కొన్నారు.ఫుడ్ అండ్ మౌత్ వ్యాక్సినేషన్ ఎం ఎఫ్ డి 8 వ దశ కార్యక్రమాన్ని మండలంలోని కాల్వరల్ గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్. మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ డిసీజెస్ పశువుల్లో వేగంగా వ్యాప్తి చెందుతుంది దీని ద్వారా పాలు క్రమేపి తగ్గుదల మొదలవుతుంది వ్యాధి సోకడం వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతాయి వ్యాధి సోకకుండా పశువులకు వ్యాక్సినేషన్ వేయించాలని అన్నారు ఈ శిబిరంలో సుమారు 134 పశువులకు టీకాలు వేసి ప్రతి పశువు వివరాలు భారత్ పశుధాన్ యాప్ ద్వారా నమోదు చేయడం తో



పాటు పశువుల యజమానుల రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ధ్రువీకరణ చేసి పూర్తి చేయడం జరిగింది డేటా నమోదు పారదర్శకంగా నిర్వహించబడింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అహల్య, ఓఎస్ సాయి, గోపాలమిత్రులు కాశిరెడ్డి, మురళి, గ్రామ పాడి రైతులు బాల్ రెడ్డి, రఘుపతి, సాయిలు, సాయిరాం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు సర్పంచ్ వినతి

**గాంధారి, మార్చి 18 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలం మాధవపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఈ.కే. నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కోరారు. బుధవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు, అవసరాలపై సమగ్ర నివేదికను ఎమ్మెల్యేకు సమర్పించారు. గ్రామ పంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో ప్రస్తుతం అద్దె భవనంలోనే కార్యాలయం కొనసాగుతోందని వివరించారు. నూతన పంచాయతీ భవనం నిర్మాణంతో పాటు మహిళా సంఘాల కోసం ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.దీనిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, గ్రామానికి




రూ.10 లక్షల విలువైన సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# రంజాన్ ముస్లింలకు అతి పవిత్రమైన ఉపవాస దీక్ష





**రామారెడ్డి మార్చ్ 18 (ప్రజాజ్యోతి)**
రంజాన్ మాసంఇస్లాం క్యాలెండర్‌లో అత్యంత పవిత్రమైనది. దీని విశిష్ట ఘనంగా చెప్పుకోదగ్గ విషయం
ఖురాన్ అవతరణఈ మాసంలోనే అల్లాహ్ తన సందేశాన్ని (పవిత్ర ఖురాన్) ముహమ్మద్ ప్రవక్త ద్వారా మానవాళికి అందించడం ప్రారంభించారు. అందుకే దీనిని 'ఖురాన్ మాసం' అని కూడా పిలుస్తారు.
ఉపవాస దీక్షలు (రోజా)
ముస్లింల ఉపవాసం ఒకటి. సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు నీరు కూడా సేవించకుండా ఉండడం. క్రమశిక్షణతో ఉండటం ఈ మాసం ప్రత్యేకత. ఇది కేవలం ఆకలిని భరించడం మాత్రమే కాదు, చెడు ఆలోచనలు, మాటలు మరియు పనులకు దూరంగా ఉండటం,
ఆధ్యాత్మిక సాధన
నమాజ్ సాధారణ ఐదు పూటల నమాజ్‌తో పాటు, రాత్రి వేళల్లో 'తరావీహ్' అనే ప్రత్యేక నమాజ్ నిర్వహిస్తారు.
లైలతుల్ ఖద్ర్ ఈ మాసం చివరి పది రోజుల్లో వచ్చే అత్యంత పవిత్రమైన రాత్రి. ఈ రాత్రి చేసే ఆరాధన వెయ్యి నెలల ఆరాధన కంటే మిన్న అని నమ్ముతారు.దానధర్మాలు చేయడం ఆనవాయితీ ?తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు పంచడం ఈ మాసంలో తప్పనిసరి. పండుగ రోజున ఎవరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో 'ఫిత్రా' దానాన్ని ఇస్తారు. ఇది సామాజిక సమానత్వాన్ని పెంచుతుంది.




క్రమశిక్షణ మరియు ఆరోగ్యం
రంజాన్ మనిషిలో సహనం, నిగ్రహం మరియు పట్టుదలను పెంచుతుంది. శాస్త్రీయంగా చూస్తే, నెల రోజుల ఉపవాసం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోయి ఆరోగ్యం మెరుగుపడుతుంది.
చివరగా, నెల రోజుల పాటు కఠినమైన దీక్షలు ముగించుకుని, చంద్రదర్శనం తర్వాత జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ) సోదరభావాన్ని మరియు సంతోషాన్ని చాటుతుంది.

## ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులు ప్రారంభం



**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్ పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు గృహ సదుపాయం కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హెల్త్ క్యాంప్‌కు మంచి స్పందన



**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)**
రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి, ఎంపీడీవో బాలకృష్ణ, హెచ్ఈఓ మహమ్మద్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, దంత, కంటి వైద్య నిపుణులు రోగులకు వైద్య సేవలు అందించారు. మొత్తం 154 మంది రోగులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదనంగా 60 మందిని కామారెడ్డి జనరల్ హాస్పిటల్‌కు రిఫర్ చేయగా, 10 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## తలమడ్ల జెడ్పీహెచ్ఎస్‌లో ఉగాది వేడుకలు

రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తలమడ్లలో బుధవారం ముందస్తుగా ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి మాట్లాడుతూ, ఉగాది తెలుగువారి నూతన సంవత్సరానికి ఆరంభమని తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితం లోని అనుభవాలను సూచిస్తాయని, విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, కృషి వంటి విలువలను అలవర్చుకుంటే విజయాలను సాధించగలరని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఉగాది పచ్చడి తయారు చేసి పంచుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ఉపాధ్యాయులు పండుగ ప్రాముఖ్యతను వివరించారు.



# నల్ల పోచమ్మ జాతరకు వెళ్లొద్దామా..





-ఉగాది జాతరకు ముస్తాబైన నల్ల పోచమ్మ ఆలయం
-నేడు ఎడ్ల బండ్ల ప్రదర్శన

నాగిరెడ్డిపేట్,మార్చి18(ప్రజాజ్యోతి): నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ గోవిందా గోవిందా అంటూ ఎలుగెత్తి కొలిచే నల్లపోచమ్మ ఉత్సవాలు ఉగాది పండుగ సందర్భంగా కన్నుల పండుగగా జరుగనున్నాయి. గురువారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి ఏట మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా జాతర మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అందుకోసం అమ్మవారి ఆలయాన్ని రకరకాల పూలతో అందంగా అలంకరించారు. ఈ ప్రాంతంలో ఏడుపాయల వనదుర్గమ్మ జాతర తర్వాత అంతటి ప్రాశస్త్యం ఈ అమ్మవారి ఉత్సవాలకు ఉంది. అమ్మవారి శరణం కోరి వచ్చిన భక్తుల కోరిక తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా నిలుస్తుంది ఈ ఆలయంలో వెలిసిన అమ్మవారి ఉత్సవాల సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల ప్రజలే కాకుండా వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతర ఉత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయి. ఆలయం చుట్టూ విధులన్నీ జనసంద్రం అవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం నుంచి జరగనున్న ఈ జాతర కోసం నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేసారు.

## ఉగాది జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం


-ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి...



సుమారు వంద ఏళ్ల కంటే ముందు చెట్టు కింద అమ్మవారి విగ్రహం వెలిసిందని దింతో అమ్మవారి విగ్రహం ప్రతిష్టించి పూజలు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. మా పూర్వీకుల నుంచి ఉగాది రోజున అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారని సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శనను నిర్వహిస్తామని, ఈ వేడుకలు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని భక్తుల రద్దీని పురస్కరించుకొని ప్రత్యేక క్యూలైన్ లు ఏర్పాటు చేశామన్నారు. నాలుగు రోజులుగా జరిగే అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఏడు భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసి పర్యవేక్షిస్తున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం అమ్మవారికి బోనాలు ఉంటాయని, శనివారం రథోత్సవం ఉంటుందని ఆయన తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకోవాలి

-ఎస్సై భార్గవ్ గౌడ్



నాగిరెడ్డిపేట్ మండలంలో ఉగాది పండుగకు నిర్వహించే నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, శాంతి భద్రతకు విఘాతం కలగకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఉగాది ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ జాతర ఉత్సవాలకు 50 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# సర్వపూర్ రైతువేదికలో వ్యవసాయ అవగాహన సమావేశం- పంటల పరిశీలన





గాంధారి, మార్చి 18 (ప్రజాజ్యోతి) గాంధారి మండలం సర్వపూర్ రైతువేదికలో బుధవారం రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, రైతుబంధు, పీఎం కిసాన్ పథకాలు, ఫెర్టిలైజర్ యాప్ వినియోగంపై రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి రాజలింగం మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంట దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. అనంతరం సర్వపూర్‌లో జొన్న పంట పొలాలను ఏఈఓలతో కలిసి సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా గండివేట్ గ్రామంలో ఏఈఓలు, రైతులతో కలిసి వరి పొలాల్లో తెగుళ్ళు, వ్యాధుల పరిస్థితిని పరిశీలించి తగిన సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతులు పంట సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ ఐదు చెక్కులను బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట మండలానికి మూడు చెక్కులు, పొందుర్తి గ్రామానికి రెండు చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్ల శీను, కుమ్మరి రమేష్, గుర్రాల రాము తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు మృతి

సదాశివనగర్, మార్చి 18(ప్రజాజ్యోతి)



మద్యం మత్తులో ఉరివేసుకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు సదాశివనగర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై పుష్ప రాజ్. తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి మండలం ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన కనుకంటి సాయికుమార్. (23) సదాశివనగర్ మండల కేంద్రంలోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో వంట మాస్టర్ గా పనిచేస్తూ జీవించేవాడని మంగళవారం సాయంత్రం తీవ్ర మనస్థాపానికి గురై మద్యం సేవించాడని మద్యం మత్తులో అద్దెకు ఉంటున్న నివాసంలో ఉరివేసుకొని మృతి చెందినట్లు తండ్రి మొగులయ్య. ఫిర్యాదు మేరకు పేర్కొన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టర్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది అని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు.

# మేడిపల్లిలో పశువులకు గాలికుంటు టీకాలు

గాంధారి, మార్చి 18 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం మేడిపల్లిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు పశువులకు టీకాలు వేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పశువులలో వ్యాధుల నివారణకు సమయానుకూలంగా టీకాలు వేయించడం ఎంతో అవసరమని, పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, ఓఎస్ మట్టారెడ్డి, గోపాలమిత్ర రాములు, ప్రసాద్ పాల్గొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు.

# వెల్లివిరిసిన మత సామరస్యం.. మేడిపల్లిలో ఆదర్శం





**గాంధారి, మార్చి 18 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం మేడిపల్లి గ్రామంలో మత సామరస్యం వెల్లివిరిసి ఆదర్శంగా నిలిచింది. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో చోటుచేసుకున్న మత ఘర్షణల నేపథ్యంలో గ్రామ ప్రజలు ఐక్యతను చాటుతూ హిందూ--ముస్లిం సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచారు.వివరాల్లోకి వెళితే, గ్రామ మసీదు కమిటీ తరఫున హనుమాన్ మాలధారులకు స్థానిక రామాలయంలో భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారులు, మసీదు కమిటీ సభ్యులు కలిసి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని, ఎలాంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ మసీదు కమిటీ వారు హనుమాన్ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేయడం హర్షణీయమని, ఇది ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, హనుమాన్ మాలధారులు, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమం

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 18 (ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమం చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, రైతు వ్యతిరేక విధానాల వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కూడా స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో మంజూరు చేయటం లేదని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, అర్హులైన వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకి పెన్షన్లు చెల్లించాలని, ముఖ్యంగా రైతు ప్రభుత్వంగా చెప్పుకోవడమే కాదు రైతుల గోడు పట్టించుకోని రైతు భరోసా సకాలంలో చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. గత సోమవారం బిజెపి ఆధ్వర్యంలో అన్ని మండల కార్యాలయాల్లో ధర్నా నిర్వహిస్తామని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా ఈనెల 20వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని, 23న రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నాయకులు అసెంబ్లీ ముట్టడి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కొలువుదీరి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వంపై బీజేపీ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఆరు పథకాలు ఇస్తాం అని మోసం

**ఆర్మూర్, మార్చ్ 18 ప్రజాజ్యోతి**

ఆర్మూర్, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలు అమలు చేయడం లేదని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు
మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి నర్సింహా రెడ్డి,కిసాన్ రైతు మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, పట్టణ అధ్యక్షులు మందుల బాలు మాట్లాడుతూ
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం మరియు తులం బంగారం వంటి అనేక హామీలు ఇప్పటివరకు అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలను ఈ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నిరాశ వ్యక్తం చేసింది మోసపూరిత హామీలకు గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అలాగే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏ ఒక్క మంత్రులు పట్టించుకోవడంలేదని కేవలం వారి పనులు చక్కబెట్టుకోవడం కోసమే మంత్రి పదవిలో ఉన్నారని ఆరోపించడం జరిగింది. ఆర్మూర్ ప్రాంతంలో అనేక సమస్యలు ఉంటే వాటిని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,పదే పదే మంత్రులకు విన్నవించుకుంటున్న వారు పట్టించుకున్న పాపాన పోలేదు కాబట్టి వెంటనే ఈ ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేసారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజా పాలన పేరుతో అనేక దరఖాస్తులు తీసుకుందని ఆ దరఖాస్తులను ఏది కూడా అమలు పరచలేదని వాటిని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పాన్ శీను, అరుణ్, బొట్టు రాజు, ప్రధాన కార్యదర్శి గుగులోత్ తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులు చిన్ రెడ్డి, దొండి జగ్గే శ్రీధర్, కార్యదర్శి ప్రసన్న గౌడ్, ఎం జె రమేష్, సంబడి కుమార్, చిట్టి బాజన్న, యాల రాజ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు ఉదయ్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మిరియాల్కర్ కిరణ్, గిరిజన మోర్చా అధ్యక్షులు పవన్ రాజ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ జాకీర్, బీజేవైఎం నాయకులు పెద్దోళ్ళ భరత్, మధు, మనీ, మైనారిటీ నాయకులు ఆదిల్,పుట్టు మురళి, రేగోల్ల శ్రీనివాస్, రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



## పశువులకు గాలికుంటు టీకాలు



**రామారెడ్డి మార్చ్ 18 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 89 పాడి పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ రామ్ చందర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్, ఉపసర్పంచ్, పశు వైద్య సిబ్బంది ఎం ఎస్ రావు, వి ఎల్ వో , నారాయణ జె వివో , ఇతర సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కారు దగ్ధం



**మాచారెడ్డి మార్చ్ 18. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండల కేంద్రం సిరిసిల్ల జాతీయ రహదారి పై బుధవారం ఉదయం పెను ప్రమాదం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై కిందకు దిగిపోయారు. కళ్ళ ముందే మంటలు చెలరేగి కారు పూర్తిగా కాళీ బూడిదైంది. చాక చాక్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు సమాచారం అందుకున్న విచారణ చేపట్టారు.

## కామారెడ్డి రూరల్ సర్కిల్ కార్యాలయంలో తనిఖీ

**- కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి,**

**కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 18. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏఎస్పీ చైతన్య రెడ్డి, తనిఖీ నిర్వహించారు.తనిఖీలో భాగంగా సర్కిల్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించడంతో పాటు, సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల ఫైళ్లను సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.
కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచిస్తూ, పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ సీఐ రామన్, దేవనపల్లి ఎస్ఐ, మాచారెడ్డి ఎస్ఐ, రామారెడ్డి ఎస్ఐ మరియు సర్కిల్ కార్యాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఎస్‌సి పరీక్ష సెంటర్ల భద్రతపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 18 (ప్రజాజ్యోతి)**

ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా రెండవ పేపర్ అయిన హిందీ, తెలుగు పరీక్షలు బుధవారం నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, రవి స్కూల్ పరీక్ష కేంద్రాలను పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ తనిఖీలలో 3 టౌన్ ఎస్.ఐ జి. నారాయణ, హెడ్మాస్టర్ ఆనంద్, సిట్టింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ మహమ్మద్ అలీ, సిఎస్ మల్లికార్జున్,



డిపార్ట్మెంటల్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ రూరల్: మార్చి, 18 (ప్రజాజ్యోతి)**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉగాది పండుగను ప్రజలంతా ఎలాంటి అభద్రతా భావం లేకుండా సుఖశాంతులతో, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కమిషనర్ సూచించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**మెండోరా: మార్చి /18 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవనోపాధి మెరుగుపరచడం లక్ష్యమని తెలిపారు. గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమాల్లో లబ్ధిదారులు హాజరై చెక్కులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సర్పంచులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అధ్యక్షతన సమావేశం



**రెంజల్, మార్చ్ 18(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో బుధవారం రోజున సర్పంచ్ జ్యోతికార్తీక్ యాదవ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులతో గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతికార్తీక్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ సభలో గ్రామంలోని పలు సమస్యలు చర్చకు వచ్చాయని, వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో నీటి కొరత లేకుండా గ్రామంలోని బోర్ మోటార్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, అలాగే మురికి కాలువలను పరిశు భ్రంగా ఉంచేవిదంగా చర్యలు, చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రాణి, ఉప సర్పంచ్ కరీముద్దిన్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు

**నిజామాబాద్ రూరల్:మార్చి, 18 (ప్రజాజ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలోని మజీద సైదా అందాన్ మసీదులో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రవీందర్ రావు, ఎస్.ఐ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్, లియాకత్ అలీతో పాటు స్థానిక ప్రముఖులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా ఆత్మశుద్ధి, క్రమశిక్షణ, సహనం వంటి విలువలు పెంపొందుతాయని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌహార్దత పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.



అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో కలిసి జీవించాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని అందరూ సుఖసంతోషాలతో, శాంతి వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలవడంతో పాటు పరస్పర అనుబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలిచింది.

# అధికారికంగా రంజాన్ ఇఫ్తార్ విందు

**ఆర్మూర్,మార్చ్ 18 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ లోని సైదాబాద్ కాలనీ లోని మార్కాజ్ కమిటీ భవనం లో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. తెలంగాణ లో అన్ని మతాలకు చెందిన ప్రజలు వారి వారిపండుగలనుఘనంగాజరుపుకోవాలనే ప్రభుత్వం సంకల్పం కల్గివుంది మతకల్లోలలకు ఎలాంటి తావివ్వకుండా శాంతయుతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని మార్కాజ్ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్ఓ సత్యనారాయణ.ఏసిపి వెంకటేశ్వర్ రావ్, ఎస్ ఐ లు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సాయిబాబా గౌడ్, వెంకట్రం రెడ్డి, పండిత్ పవన్,మార్కాజ్ సదర్ లు మహేమూద్ హోలీ, అల్తాఫ్, అబ్దుల్ రహేమాన్, కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## ఏకలవ్య గురుకులంలో అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 18**

ఇందల్వాయి ఏకలవ్య గురుకులంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తాత్కాలిక పద్ధతిని ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈనెల 20 నుండి 25 తేదీ వరకు పీజీటీ కెమిస్ట్రీ (01), సైకాలజీ కౌన్సిలర్ (01), ఎంబీఏ రిటైలర్ (01), గార్డెనర్ (01), మెస్ హెల్పర్ (01), స్లీపింగ్ అండ్ శానిటేషన్ (02) పోస్టులకు దరఖాస్తులను బీబీపూర్ తాండాలో గల ఈఎంఆర్ఎస్ గురుకులంలో స్వీకరిస్తామన్నారు. వీరి నియామక ప్రక్రియ పూర్తి తాత్కాలికమని, ఈ విద్యా సంవత్సరం కొరకు మాత్రమే కొనసాగిస్తామన్నారు. పోస్టుకు తగిన అర్హతలు పాఠశాలలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా స్థానిక బోనఫైడ్ అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం 9492357892/9696623631సంప్రదించాలన్నారు. మెరిట్ ఆధారంగా మాత్రమే నియామకాలు జరుగుతాయన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 18**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను టిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తు చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 20 లక్షల ప్రోస్టింగ్ నిర్లక్ష్యం చేసిందని బాజిరెడ్డి అన్నారు అనంతరం రాష్ట్ర నాయకులు పాశంకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందులో పాల్గొంటూ ముస్లిం సోదరులతో ఐక్యమత్యంగా కలిసి ఉంటూ అనుబంధాన్ని కొనసాగిస్తున్నమని ఆయన అన్నారు ఇప్పటికి వారి పక్షాన మేము ఉన్నామని గుర్తు చేశారు. మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేద నిరుపేదలకు అందుబాటులో ఉండి పని చేసిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాశీరాం మాజీ ఎంపిటిసి సుధాకర్ నామల గంగాధర్ రియాజ్ ముస్లిం సోదరులు గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసిన ఎంపీడీవో



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 18**

ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో బండారు పెద్ద లక్ష్మి కి ఇందిరమ్మ ఇల్లు రావడంతో మండల అధికారులను అనగా ఎంపీడీవో ను పిలిచి వారి చేత ముగ్గు పోయడం జరిగింది గ్రామ సర్పంచ్ కన్నె రాజేందర్ గ్రామ కార్యదర్శి అశోక్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గు పోయడం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు పేద నిరుపేదలకు అండదండలుగా ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రజల కొరకే పని చేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై భద్రతా చర్యలు చేపట్టాలి

### – ఎమ్మెల్యే భూపతి రెడ్డి

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో మూడవ రోజు బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ 44వ జాతీయ రహదారి తన నియోజకవర్గం గుండా దాదాపు 50 కిలోమీటర్ల మేర సాగుతుందని వివరించారు. ఈ రహదారిపై సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల తరచుగా తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రయాన్‌పల్లి, గన్నారం, 7వ బెటాలియన్, డిచ్‌పల్లి, సుద్దపల్లి సహా సుమారు 15 గ్రామాల ప్రజలు ఈ రహదారిని వినియోగిస్తున్నందున, ఆయా ప్రాంతాల్లో సర్వీసు రోడ్లు మరియు సబ్‌వేలు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే జాతీయ రహదారి అధికారులతో చర్చలు జరిపినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదని తెలిపారు. అతివేగం కారణంగా ప్రమాదాలు పెరిగి ప్రాణనష్టం అధికమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, సంబంధిత శాఖ మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు.



ఈ అంశంపై స్పందించిన మంత్రులు సమస్య తీవ్రతను గుర్తించి, త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



**నిజామాబాద్ రురల్:మార్చి,18 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని సూచించారు. షడ్రుచుల సమ్మేళనంగా ప్రసిద్ధి చెందిన ఈ పండుగ, జీవితంలో సుఖదుఃఖాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

ఈ ఉగాది పర్వదినం ప్రతి కుటుంబానికి సంతోషం, శాంతి, సంపదలను అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ సుఖసంతోషాలతో ముందుకు సాగాలని కోరుకున్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహణ

**నిజామాబాద్ రూరల్:మార్చి, 18 (ప్రజ జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలోని పీయం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ కళాశాలలో ఈరోజు స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యార్థిని పారిపెల్లి శ్రీనిత స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. స్కౌట్ మాస్టర్, గైడ్ కెప్టెన్ మరియు ఉపాధ్యాయ బృందం సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఒక విభాగం మాత్రమే కాదు, బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే గొప్ప వేదిక” అని పేర్కొన్నారు. కష్టకాలంలో ఇతరులకు సహాయం చేయడం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం, సామాజిక స్పృహ కలిగి ఉండడం ఈ విభాగం ప్రధాన లక్ష్యమని వివరించారు.

అనంతరం విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పరేడ్ నిర్వహించి, సమాజ సేవకు కట్టుబడి ఉంటామని, సత్ప్రవర్తనతో మెలగుతామని సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థుల క్రమశిక్షణ, నిబద్ధత అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, స్కౌట్ మాస్టర్ పీడి నక్క కిషన్, గైడ్ కెప్టెన్ విక్కిరి అనీల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్



**రెంజల్,మార్చి,18 (ప్రజా జ్యోతి):**

రెంజల్ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఉగాది పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని సూచించారు. షడ్రుచుల సమ్మేళనంగా ప్రసిద్ధి చెందిన ఈ పండుగ, జీవితంలో సుఖదుఃఖాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

ఈ ఉగాది పర్వదినం ప్రతి కుటుంబానికి సంతోషం, శాంతి, సంపదలను అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. మండల ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవిస్తూ సుఖసంతోషాలతో ముందుకు సాగాలని కోరుకున్నారు.

# మండల అధ్యక్షుల ప్రకటనలో జాప్యం..

## కాంగ్రెస్ శ్రేణుల్లో నిరాశ

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 18 (ప్రజా జ్యోతి)**

మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకాలను ఈ నెల 15న ప్రకటిస్తామని మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు జాబితా వెలువడకపోవడంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశ నెలకొంది.

మండల స్థాయిలో అధ్యక్ష పదవుల కోసం అనేక మంది నేతలు పోటీ పడగా, అభ్యర్థులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రకటనలో ఆలస్యం కావడంతో ఆశలు పెట్టుకున్న అభ్యర్థుల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఇప్పటికే చాలా రోజులుగా నియామకాలు ప్రకటిస్తామని చెబుతున్నప్పటికీ ఇంకా స్పష్టత రాకపోవడం వారిని నిరాశకు గురిచేస్తోంది.

మండలాల్లో ఎవరు అధ్యక్షులుగా బాధ్యతలు చేపడతారన్న అంశంపై స్పష్టత లేకపోవడంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. ఈ పరిస్థితి కారణంగా కొన్ని ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలు కూడా మందగిస్తున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నాయకత్వం త్వరగా నిర్ణయం తీసుకుని నియామకాలు పూర్తి చేస్తే పార్టీకి కొత్త ఊపిరి వస్తుందని కార్యకర్తలు భావిస్తున్నారు.

ఇప్పటికే పలుమార్లు తేదీలు మారడం, ప్రకటన వాయిదా పడటం వంటి పరిణామాలు పార్టీ అంతర్గతంగా చర్చనీయాంశంగా మారాయి. త్వరితగతిన మండల అధ్యక్షుల జాబితా విడుదల చేసి స్పష్టత ఇవ్వాలని, పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని శ్రేణులు కోరుతున్నాయి.

# హసకోత్తూర్ విద్యార్థికి నవోదయ లో ర్యాంక్ .

**కమ్మర్ పల్లి మార్చ్ 18,ప్రజా జ్యోతి.**

జవహర్ నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం. స్థానిక ఎంపీ యుపిఎస్ ఆశ కొత్తూరు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పసుల వర్షిత్ జవహర్ నవోదయ లో మంచి ర్యాంక్ సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ రేవతి గంగాధర్ ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్ రెడ్డి గార్లు పాఠశాలకు వచ్చి విద్యార్థులు ఉపాధ్యాయుల గ్రామ కమిటీ మరియు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు సర్పంచ్ గారు మాట్లాడుతూ నవోదయలో సీట్ రావడం మా గ్రామానికి గర్వకారణమని మా గ్రామం పేరును నిలబెట్టిన విద్యార్థికి, ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్ముందు ఎంట్రెన్స్ ఎగ్జామ్లలో మరిన్ని సీట్లు సాధించేలా కృషి చేయాలని విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింబాద్రి గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయ బృందం



అంజాద్ సుల్తాన్, పసుపుల ప్రసాద్, సరిత మేడం విద్యా వాలంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# 300మంది భక్తులతో గోటి తలంబ్రాల దీక్ష

**- రుద్రూర్ విఠలేశ్వర మందిరంలో తలంబ్రాల తయారీ**

**- నిజామాబాద్ నుండి భద్రాచలానికి తలంబ్రాలు**

**- రామకోటి రామరాజుకు విఠలేశ్వర కమిటీ సన్మానం**

బోధన్ ప్రజా జ్యోతి

భద్రాచల సీతారాముల కళ్యాణానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష నిజామాబాద్ జిల్లా రుద్రూర్ గ్రామంలోని విఠలేశ్వర మందిరం ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా జరిగింది. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాకు పూజలు జరిపి 300మంది భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4సారి కళ్యాణానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తూన్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా, మేము ఓలిచే తలంబ్రాలు మొదటి సారిగా భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం భక్తులు ఆనందాన్ని వెళ్లుబుచ్చారు. ఇంతటి అదృష్టాని అందించిన రామకోటి రామరాజును కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన శీలం రాము శంషాద్దీన్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్ 18**

ఇందల్వాయి మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్లు ముస్లిం మైనార్టీ సోదరులు శంషుద్దీన్ ఈరోజు బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది అనంతరం బాజిరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తోడుగా ఉండి రైతులతో వెన్నంటి ఉండి రైతు భరోసా ప్రతి పేదవానికి అందించిన ఘనత కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళు కాలేదు పేదవారి ప్రతి ఆడబిడ్డకు 4000 పింఛనిస్తానని ఇవ్వకుండా ప్రతి చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఇవ్వకుండా తప్పుడు మాటలు చెప్పి సీట్లో కూర్చొని ఇప్పుడు ప్రజలను మోసం చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# పంట పొలాలను పరిశీలించిన కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ శనిగరం కిషన్

**బోధన్ ప్రజా జ్యోతి**

రుద్రూర్ మండలంలోని రాణంపల్లి ఽ చిక్కాడ్ పల్లి ఽ కొండాపూర్ ఽ రుద్రూర్ గ్రామాలలో నిన్న రాత్రి కురిసిన వవడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటను పరిశీలించిన కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ శనిగరం కిషన్ మాట్లాడుతూ సుమారు రుద్రూర్ మండలంలో 800 ఎకరాల వరి పంట నష్టం జరిగింది పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాము అని అన్నారు ఈ కార్యక్రమంలో రుద్రూర్ టౌన్ అధ్యక్షులు పార్వతి ప్రవీణ్ గారు, రుద్రూర్ ఽ కోటగిరి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అడుప సాయిలు ఽ బోధన్ ఆనంద్ గారు పాల్గొన్నారు

